## సౌమ్యుడు.. అభివృద్ధి ప్రదాతకే

# మా మద్దతు

- కొండాయపల్లి, పుల్లయ్యపల్లి గ్రామస్తుల తీర్మానం
- బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల సమక్షంలో పలువురి చేరిక



కొండాయపల్లిలో మంత్రి ఈశ్వర్‌కు సన్మానం చేస్తున్న అడ్వకేట్ రఘునందన్‌రెడ్డి

పెగడపల్లి, నవంబర్ 7: బతికపల్లికి అనుబంధంగా ఉన్న కొండాయపల్లి, పుల్లయ్యపల్లి గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీకే తమ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ గ్రామానికి రాగా, మంత్రి సమక్షంలో గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తమ రెండు గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక మంత్రి ఈశ్వర్ సమక్షంలో తమ గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. ముఖ్యంగా రూ.80 లక్షల ఖర్చుతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు, మిషన్ భగీరథ పథకంలో గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, విద్యుత్ లైన్లు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, మిషన్ కాకతీయ పథకంలో కొచ్చెరువు పూడిక తీత, కట్ట మరమ్మతు, కొచ్చెరువు ఆంజనేయ స్వామి ఆయలం రోడ్డు మరమ్మతు వంటి అనేక అభివృద్ధి పనులు జరిగాయని గ్రామస్తులు పేర్కొన్నారు. అభివృద్ధి చేసిన మంత్రి ఈశ్వర్‌కే ఈ ఎన్నికల్లో తమ రెండు గ్రామాల మద్దతు ఉంటుందని మంత్రి ఈశ్వర్‌కు మాట ఇస్తూ, కారు గుర్తుకే ఓటు వేస్తామని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం మంత్రి ఈశ్వర్ ఇటీవల మృతి చెందిన మాజీ జడ్పీటీసీ క్యాస లక్ష్మీనారాయణరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, రెండు గ్రామల ప్రజలు తనకే ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేయడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, వారికి అభినందనలు తెలిపారు. గ్రామస్తులు, రైతుల కోరిక మేరకు ఎన్నికలు అయ్యాక బతికపల్లి కొచ్చెరువు కట్ట నుంచి వెంగళాయిపేట వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడంతోపాటు, గ్రామంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపడు తానని మంత్రి ఈశ్వర్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత వోరుగంటి రమణారావు, ఎంపీపీ శోభ-సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ రాజేందర్‌రావు, విండో చైర్మన్ వేణుగోపాల్, మండల అధికార ప్రతినిధి ఆనందం, మాజీ ఎంపీటీసీ క్యాస జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు క్యాస రఘునందన్‌రెడ్డి, క్యాస మల్లారెడ్డి, బోగు తిరుపతిరెడ్డి, మడిగెల తిరుపతి, షేక్ హైదర్ షకీల్, క్యాస గంగాధర్, మడిగెల మనోహర్, అందె వెంకటేశం, కముటం రాజమల్లు, కొండల్‌రెడ్డి, రాజయ్య, దుర్గాప్రసాద్, రాజు, అశోక్ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌వి కల్లిబొల్లి మాటలే..

**జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్**

**పలువురు నాయకులు చేరిక.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం**



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సంజయ్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 7: కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడూ జగిత్యాలకు ఏం చేయలేదని, కల్లిబొల్లి మాటలు చెప్పి ఇందిరమ్మ ఇండ్లు అని మొదలు పెట్టి బేస్‌మెంట్లు కూడా పూర్తికాకుండానే గాలికి వదిలేసి వెళ్లారని, అదే స్థలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4500 డబుల్ బెడ్రూం ఇండ్ల కట్టించి పేదలకు అందించామని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణానికి చెందిన బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ సిద్ధాంతి, తక్కళ్లపెల్లి గ్రామ పంచాయతీ 6వ వార్డు మెంబర్, బీజేపీ నాయకుడు వెంకటేశ్, బాలెపెల్లి గ్రామానికి చెందిన దళిత సంఘాల అధ్యక్షుడు మెడపట్ల మల్లేశం, జగిత్యాల మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు, ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షుడు యూసుఫ్ ఆజాద్ జగిత్యాల పట్టణం మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సంజయ్‌కుమార్ వారికి కంవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, 70 ఏండ్ల పాలనలో జగిత్యాల ఎట్లుండె.. పదేండ్ల కేసీఆర్ పాలన ఎట్లుందో ప్రజలు ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు నోరు తెరిస్తే ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడుతారని, నూకపెల్లి అర్బన్ కాలనీలో ప్రారంభించిన ఇండ్లు బేస్‌మెంట్లు కూడా పూర్తికాకుండానే గాలికి వదిలేశారని, రాష్ట్రంలో కట్టిన ఇందిరమ్మ ఇండ్లకు రుణాలు సైతం కట్టకుండా లబ్ధిదారుల నెత్తిమీద పడేశారని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇందిరమ్మ ఇండ్ల అప్పు వివరాలు చెప్పి లబ్ధిదారుల పేరుపై ఉన్న రూ.3900 కోట్ల బకాయిలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. నూకపెల్లి కేసీఆర్ కాలనీలో పేదల కోసం 4500 ఇండ్లు కట్టి అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు ఇండ్లను అందించామన్నారు. పట్టణంలోని 452 ఇండ్లను దళితులకు ఇచ్చామని, దళిత బంధు, 452 డబుల్ బెడ్రూం ఇండ్లు దళితులకు అందజేయడంతో తన జన్మ ధన్యమైందన్నారు. గడిచిన ఐదేండ్ల కాలంలో అవినీతి రహిత పాలనను అందించానని, మరోసారి అవకాశం కల్పించాలని కోరారు.

### 70 ఏండ్లలో కాంగ్రెసోల్లు భూములన్నీ హాంఫట్ చేసిండ్రు...

70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో నాయకులు రాష్ట్రంలోని భూములన్నిటినీ హాం ఫట్ చేసిండ్రని, ఇక పంచేందుకు భూములే లేవని బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. సీఎం కేసీఆర్‌దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితులకు దళితబంధువు అయ్యాడన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, నాయకులు బాలె శంకర్, మ్యాకల పవన్, తాజొద్దీన్, హనుమాన్ రెడ్డి, గుంటి రవి, మహేశ్, రమణారెడ్డి, నక్క గంగాధర్, ప్రవీణ్‌రావు, రౌట్ల రాజేశ్, బొల్లె గంగాధర్, దూడ రమేశ్, మహేశ్, దుబ్బ శ్రీను, సల్మాన్, యాదగిరి, అమీర్, రవి కుమార్, క్రాంతి, డాన్ శ్రీను పాల్గొన్నారు.

### బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

పట్టణంలోని 7వ వార్డు కౌన్సిలర్ వల్లపు రేణుక-మొగిలి ఆధ్వర్యంలో వార్డుకు చెందిన బీజేపీ యువ నాయకుడు కారుపాకల శ్రీనివాస్ అతడి అనుచరులు గణేశ్ యూత్‌కు చెందిన 30 మంది, 44వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఫారుక్, పిన్ను ఆధ్వర్యంలో 20 మంది యువకులు, ఇందిరానగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలె శంకర్, తాజొద్దీన్ ఆధ్వర్యంలో పలువురు యువకులు, రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 20 మంది నాయకులు జగిత్యాల పట్టణంలోని మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి సంజయ్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మోసిన్, జావిద్, వాసాల వెంకన్న, నాయకులు కోరుకంటి రాము, గంగాధర్, రాకేశ్, పూర్ణ చందర్, వంశీ, శ్రీహరి, వేణు, కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### డాక్టర్‌కు జై కొట్టిన అంతర్గాం గౌడన్నలు

జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు అంతర్గాం గౌడ సంఘం నాయకులు మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే స్వగ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు, సభ్యులు, గౌడ కులస్తులు మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తోడుంటామని హామీ ఇచ్చారు.

# కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించండి



ధర్మపురి: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గొల్లపల్లి: ఇస్రాజ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం


ధర్మపురి/ ధర్మపురి రూరల్, నవంబర్ 7: ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మరోసారి గెలిపించుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు ఇం టింటా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం పట్టణం, మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉ మాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు ఉజ్మాతబుస్సమ్-షబ్బీర్, అలీం, నాయకులు సంగి శేఖర్, ఇనగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, అక్కనపల్లి సురేందర్, చిలివేరి శ్యాంసుందర్, గడ్డం బాలరాజు, ఆకుల రాజేశ్, చల్ల రవి, విజయ్, హరిబాబు తదితరులున్నారు.

### మారెడుపల్లి, గొడిసెలపేటలో

వెల్గటూర్, నవంబర్ 7: మారెడుపల్లి, గొడిసెలపేటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షడు కొమ్ము సంజీవ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడె చింతల తిరుపతి, మండల కన్వీనర్ మాదాసు సత్తయ్య, సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చొప్పదండి బుచ్చిలింగం, నాయకులు ముస్కు దేవేందర్‌రెడ్డి, గంగాధరి శంకరయ్య, గౌరి చిరంజీవి, గంధం రవి, జలిక శంకరయ్య, అల్లంల మల్లేశ్, బొమ్మగాని మొగిలి, పోచయ్య, అల్లంల పవ్వయ్య ఉన్నారు.

### ఇస్రాజ్‌పల్లి, చిల్వాకోడూర్ గ్రామాల్లో

గొల్లపల్లి, నవంబర్ 7: ఇస్రాజ్‌పల్లి, చిల్వాకోడూర్ గ్రామాల్లో జడ్పీటీసీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, గొల్లపల్లి ప్యాక్స్ అధ్యక్షుడు రాజసుమన్ రావు, పార్టీ మండల కో ఆర్డినేటర్ గంగాధర్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి బాబు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, నాగరూప, సుభద్ర, నాయకులు చిరంజీవి, వెంకటేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న నాయకులు

### ధర్మారం మండల కేంద్రంలో

ధర్మారం, నవంబర్ 7: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో పత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ-1 తుమ్మల రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, ఉప సర్పంచ్ ఆవుల లత- శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, క్లస్టర్ సభ్యుడు దేవి రాజలింగయ్య, నాయకులు కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, గాజుల రాజు, బాస తిరుపతి రావు, దేవి లావణ్య, పెంచాల రాజేశం, దేవి నళినీకాంత్, దేవి వంశీకృష్ణ, రేగుల జితేందర్, అజ్మీరా మల్లేశం, కాంపల్లి చంద్రశేఖర్, సల్వాజి మాధవరావు, దేవి రాజేందర్, బండవరం సుమన్, దేవి అజయ్, అమరపల్లి నారాయణ, గంధం తిరుపతి, సులిగె శేఖర్, బొల్లి శశిధర్, చిదుగు సంపత్, కాంపల్లి చందు, అనవేని మహేందర్, ఎండీ షరీఫ్, రాగుల చిన్న మల్లేశం, ఓదెలు, గోగు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

**మరోసారి అవకాశమివ్వండి**

**గ్రామాల్లో ఎన్నికల ప్రచారం**

### దివ్యాంగుల సంఘం ప్రచారం

ధర్మారం, నవంబర్7: మంత్రి కొప్పుల ఈశ్వర్ తరపున దివ్యాంగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో కటికెనపల్లిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ కారుపాకల రాజయ్య, దివ్యాంగుల మండల అధ్యక్షుడు రాచమల్ల సత్యం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### కొప్పుల భారీ మెజార్టీతో గెలుపొందాలని పూజలు

వెల్గటూర్ నవంబర్ 7: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని కాంక్షిస్తూ శాఖాపూర్‌లోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు తనుగుల మల్లేశం, సర్పంచ్ బాలసాని రవి, ఉప సర్పంచ్ కవిత-మహేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, నాయకులు కొత్త హరీశ్, బొడకుంట అశోక్, కుంటాల రాజు, మైనారిటీ నాయకులు ఎండీ రహీం, ఎండీ అనిఫ్, సంతోష్, రవి, పోచ య్య, మధు తదితరులు ఉన్నారు.